అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
సోమవారం 09, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :260 | పేజీలు :06

లంచం అడిగిన ఉద్యోగి అరెస్ట్!

- రూ.40 వేలు ఇవ్వాలని డిమాండ్

4

భారీగా గంజాయి పట్టివేత

- గంజాయి తరలిస్తున్న వాహనం సీజ్, ముగ్గురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన తొర్రూర్ డీఎస్పీ

04

ఆర్బీఐ గవర్నర్ గా సంజయ్ మల్హోత్ర

తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

సచివాలయం ప్రధాన ద్వారం ఎదురుగా ఏర్పాటు

04

భూపాలపల్లిలో జీఎం సెక్యూరిటీ (కార్పొరేట్) పర్యటన

సింగరేణి భూ ఆక్రమణలతో పాటు పలు అంశాలపై చర్చ

03

ఆధిపత్య పోరు!

వరంగల్ 'తూర్పు' కాంగ్రెస్ లో తారస్థాయికి వర్గ పోరు

- రోజు రోజుకి పార్టీలో పెరిగిపోతున్న గ్రూపు తగాదాలు
- పార్టీలో ఎవరికి వారే యమునా తీరు అనే రీతిలో కార్యక్రమాలు
- మొన్న రాజీవ్ గాంధీ జయంతి, నేడు సోనియాగాంధీ బర్త్ డే వేడుకలు అంతే
- టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు కూడా వేరువేరుగానే..
- ఈస్ట్ లో రెండు గ్రూపులు పోటాపోటీగా సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు
- భగ్గుమంటున్న విభేదాలతో అయోమయంలో పార్టీ కేడర్

02

అధికార పార్టీలో ఆదిపత్య పోరు ఆసక్తి రేపుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొన్ని శాసనసభ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణుల మధ్య విభేదాలు, గ్రూపు తగాదాలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గంలో ఎవరికి వారే యమునా తీరు అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ బర్త్ డే సందర్భంగానూ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మరోసారి బహిర్గతమైంది. ప్రధానంగా రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సోమవారం పార్టీలోని రెండు వర్గాలు వేరువేరుగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించాయి. పార్టీ అధినేత్రి సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు సైతం ఎవరికి వారే జరపటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అంతేకాదు ఈస్ట్ లో కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య పొలిటికల్ వార్ నడుస్తున్నట్లు స్పష్టమైంది. – అక్షరదర్బార్, వరంగల్

ప్రతి డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం

- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చారిత్రక ఘట్టమన్న రేవంత్
- అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహం
- శాసనసభ సమావేశాలు వాయిదా

02

తెలంగాణ అస్తిత్వాన్ని తెలిపేలా, ఉద్యమ స్ఫూర్తిని భావోద్వేగాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లిని రూపొందించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చారిత్రక ఘట్టమని, ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు ప్రాచుర్యంలో ఉన్న విగ్రహానికి అధికారిక గుర్తింపు లేదని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంపై శాసనసభలో ప్రకటన చేసిన సీఎం తెలంగాణ తల్లి విగ్రహం ప్రత్యేకతలను వివరించారు.

– అక్షరదర్బార్, హైదరాబాద్

సోమవారం
09.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సోనియా గాంధీ బర్త్ డే సందర్భంగా వరంగల్ తూర్పు లో వేర్వేరు కార్యక్రమాల్లో కేక్ కట్ చేస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నవీన్ రాజ్

ఆధిపత్య పోరు!

వరంగల్ 'తూర్పు' కాంగ్రెస్ లో తారాస్థాయికి వర్గ పోరు

- రోజు రోజుకి పార్టీలో పెరిగిపోతున్న గ్రూపు తగాదాలు
- పార్టీలో ఎవరికి వారే యమునా తీరు అనే రీతిలో కార్యక్రమాలు
- మొన్న రాజీవ్ గాంధీ జయంతి, నేడు సోనియాగాంధీ బర్త్ డే వేడుకలు అంతే
- టీపీసీసీ అధ్యక్షునికి శుభాకాంక్షలు కూడా వేరువేరుగానే..
- ఈస్ట్ లో రెండు గ్రూపులు పోటాపోటీగా సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు
- భగ్గుమంటున్న విభేదాలతో అయోమయంలో పార్టీ కేడర్

అక్షరదర్బార్, వరంగల్ : అధికార పార్టీలో ఆదిపత్య పోరు ఆసక్తి రేపుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొన్ని శాసనసభ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణుల మధ్య విభేదాలు, గ్రూపు తగాదాలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గంలో ఎవరికి వారే యమునా తీరు అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ బర్త్ డే సందర్భంగానూ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మరోసారి బహిర్గతమైంది. ప్రధానంగా రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సోమవారం పార్టీలోని రెండు వర్గాలు వేరువేరుగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించాయి. పార్టీ అధినేత్రి సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు సైతం ఎవరికి వారే జరపటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అంతేకాదు ఈస్ట్ లో కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య పొలిటికల్ వార్ నడుస్తున్నట్లు స్పష్టమైంది.

- భగ్గుమంటున్న విభేదాలు

వరంగల్ తూర్పు శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీలో పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రెండు గ్రూపులు బలంగా పనిచేస్తున్నట్లు కనపడుతుంది. మంత్రి కొండ అనుచరులు ఒక వర్గం, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు ఒక వర్గంగా కొనసాగుతున్నట్లు జరిగిన కార్యక్రమాల ద్వారా తెలుస్తుంది. ఈ రెండు గ్రూపుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విభేదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. గత మే నెల 21న జరిగిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను రెండు గ్రూపులు ఈ నియోజకవర్గంలో వేరువేరుగా నిర్వహించాయి. ఒక వర్గం నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ సారయ్యతోపాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డితో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకమైన సమయంలో ఆయనకు వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కొండా అనుచరులు ఒకసారి, ఎమ్మెల్సీ సారయ్య, ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో మరో వర్గం కాంగ్రెస్ కార్యకర్తలు మరోసారి వేరువేరుగా ఇక్కడి నుంచి హైదరాబాద్ కు వెళ్లి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత సోమవారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ బర్త్ డే వేడుకలను కూడా తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోని రెండు గ్రూపులు వేరువేరుగా నిర్వహించటం రాజకీయంగా ఆసక్తి కలిగించింది. ఒక వర్గం నిర్వహించిన సోనియాగాంధీ బర్త్ డే వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో పాటు పార్టీ నేతలు పలువురు పాల్గొనగా కొండా వర్గం నిర్వహించిన సోనియా గాంధీ బర్త్ డే వేడుకల్లో మంత్రి అనుచరుడైన పార్టీ నేత నవీన్ రాజు, కార్పొరేటర్లు పార్టీ నేతలు పలువురు పాల్గొన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలు పోటాపోటీగా సాగినట్లు కనపడింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు సోనియాగాంధీ బర్త్ డే ను పురస్కరించుకొని మరోసారి బహిర్గతం కావటం హాట్ టాపిక్ గా మారింది.

ప్రతి డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం

- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విగ్రహావిష్కరణ చారిత్రక ఘట్టం
- అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విగ్రహాలు
- శాసనసభ సమావేశాలు వాయిదా

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ అస్తిత్వాన్ని తెలిపేలా, ఉద్యమ స్ఫూర్తిని భావోద్వేగాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లిని రూపొందించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చారిత్రక ఘట్టమని, ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు ప్రాచుర్యంలో ఉన్న విగ్రహానికి అధికారిక గుర్తింపు లేదని పేర్కొన్నారు.

- అస్తిత్వాన్ని తెలిపేలా

అసెంబ్లీ వేదికగా తెలంగాణ తల్లి విగ్రహ ప్రత్యేకతలను సీఎం రేవంత్ రెడ్డి సభకు వివరించారు. స్వరాష్ట్ర సాధన సుదీర్ఘ పోరాటంలో సకల జనుల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లిని అధికారికంగా గౌరవించుకుంటున్నామని చెప్పారు. ప్రశాంత వదనంతో నిండైన రూపంతో చాకలి ఐలమ్మ, సారలమ్మ పోరాట స్ఫూర్తి కనిపించేలా హుందాతో కనిపించేలా విగ్రహాన్ని రూపొందించినట్టు చెప్పారు. తెలంగాణ అస్తిత్వాన్ని తెలిపేవిధంగా చేతిలో తెలంగాణ పంటలతో కనిపిస్తుందన్నారు. తెలంగాణ తల్లి నిల్చున్న పీఠం చరిత్రకు దర్పణంగా నిలుస్తుందని సీఎం వివరించారు. విగ్రహంలో వాడిన ఒక్కో రంగు ప్రత్యేకతను చెప్పిన సీఎం తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చరిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు.

- టీజీకి అధికారిక గుర్తింపు

తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనంలో విగ్రహ రూపకల్పనతో పాటు తెలంగాణ సంక్షిప్త పేరు టీజీకి అధికారిక గుర్తింపు ఇచ్చామని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నలుదిశలా వ్యాప్తి చేసిన జయ జయహే తెలంగాణను రాష్ట్ర అధికార గీతంగా ప్రకటించామని ముఖ్యమంత్రి చెప్పారు.

మిత్రుడి కుటుంబానికి అండగా స్నేహితులు

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండలం పెద్ద కోడేపాక గ్రామానికి చెందిన బుట్టి లసవమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుమారుడు చంద్రమౌళికి తోటి స్నేహితులు (1996-97) బ్యాచ్ మిత్రులు సోమవారం క్వింటల్ బియ్యం అందజేసి అండగా ఉన్నారు. కార్యక్రమంలో శంకర్, కిరణ్, భిక్షపతి, శ్రీనివాస్, పి.శ్రీనివాస్, చెక్క ప్రసాద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఐసీయూలో నీతి.. బాడీ బిల్డర్లలా అవినీతి

అంబులెన్స్ లో పేషెంట్ తో ప్రదర్శన

అక్షరదర్బార్, హనుమకొండ: నీతి, నిజాయితీ బక్క చిక్కిపోతుంది.. కొన ప్రాణంతో ఐసీయూలో కొట్టు మిట్టాడుతోంది. బాడీ బిల్డర్లలా కండలు తిరిగి అవినీతి పెరిగిపోతుంది. నీతి నిజాయితిని కాపాడుకుందాం.. అవినీతిపై పోరాడుదాం అంటూ వరంగల్ కేంద్రంగా గత 15 సంవత్సరాలుగా అవినీతి వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న జ్వాల సంస్థ వినూత్న ర్యాలీ నిర్వహించింది. సోమవారం అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హనుమకొండ వేయి స్తంభాల గుడి ఆలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ప్రదర్శనలో ఎన్‌సీసీ, విద్యార్థులు, జ్వాల సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈర్యాలీలో అంబులెన్స్‌లో ఐసీయూ పేషెంట్‌ను నీతి నిజాయితిగా, కండలు తిరిగిన బాడీ బిల్డర్లను అవినీతిగా పోలుస్తూ.. నిర్వహించిన ఈర్యాలీ నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జ్వాలా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ నీతి నిజాయితీ అధికారులకు సమాజంలో ప్రోత్సాహం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణ దశలో ఉన్న నీతి నిజాయితిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ఏసిబి ద్వారా పట్టుబడిన కేసులు నిరూపీతం కాకపోవడంతో ప్రభుత్వ అధికారులకు భయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీబీ ని మరింత పటిష్ట పరచాలని, అవినీతి అధికారులను పట్టించిన పౌరులకు ప్రభుత్వం సన్మానించి నగదు ప్రోత్సాహకాలు అందించాలని, ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని ప్రభుత్వ అధికారులకు మాత్రమే పదోన్నతులు కల్పించాలని ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదినం అయిన డిసెంబర్ 9వ తేది అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం కావడంతో అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి ఏట రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. లోక్‌సత్తా సంస్థ రాష్ట్ర సలహాదారుడు ప్రొఫెసర్ కోదండ రామారావు మాట్లాడుతూ చెరువులు కుంటలను కాపాడేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసిన విధంగానే ఏసిబిని మరింత పట్టిష్ఠ పరిచేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ ఎడీ అశోక్‌కుమార్, ప్రకాష్, బుర్ర కృష్ణమూర్తి, అచ్చే అమర్నాథ్, బుద్దె సురేష్, సుంకరి.రాజులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన పంబా ఆరట్టు

- మాధన్నపేట సరస్సులో వైభవంగా జలక్రీడలు
- మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆధ్వర్యంలో మహా అన్నదానం
- అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన ఆలయం

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలోని పంభా ఆరట్టు వేడుకలు వైభవంగా జరిగాయి. అష్టాభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి. శ్రీమాన్ బ్రహ్మశ్రీ డాక్టర్ వెంకటే శర్మ గురుస్వామి మంత్రోచ్చరణలతో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాధన్నపేట సరస్సులో నిర్వహించిన జల క్రీడలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సుదర్శన్ రెడ్డి, స్వప్న దంపతులు వైభవంగా జరిపించారు. ట్రస్టు చైర్మన్ సింగరకొండ మాధవ శంకర్ గుప్తా అధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు సైపా సురేష్ అధ్యక్షతన తాంత్రిక వేత్త, గురుస్వామి శ్రీమాన్ బ్రహ్మశ్రీ డాక్టర్ వెంకటేష్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ పురవీధుల నుండి మాధన్నపేట చెరువు వరకు సాగిన ఊరేగింపులో ప్రజలు, మహిళలు మంగళహారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు.

వైభవంగా పల్లివేట..

పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి పల్లివేట కార్యక్రమం ట్రస్టు కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు సైపా సురేష్ అధ్యక్షతన అదివారం వైభవంగా జరిగింది. పల్లివేట మహోత్సవం, మహా అన్నప్రసాద దాతగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఉన్నారు. దాత డాక్టర్ గోగుల లక్ష్మి భార్గవి రాణా ప్రతాప్ రెడ్డి దంపతులు, తండ్రి గోగుల ప్రతాప్ రెడ్డి, సోదరి భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ దేవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, వరంగల్ జీడబ్ల్యూఎంసీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన రహదారులపై అయ్యప్ప మాలధారుల నృత్యాలు, మహిళల కోలాటాలు, డప్పుచప్పులతో ఊరేగింపు వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, పబ్బా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్, వజినపెల్లి శ్రీనివాస్,సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ,ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,బాల్నే సర్వేశం,చింతల నిరంజన్, బాబురావు, భూపతి లక్ష్మీనారాయణలు,ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు,మల్యాల రాజు,సింగిరికొండ వేణుగోపాల్,రావుల సతీష్, పిన్నం రామనాథం,ఇరుకుల వీరలింగం, శ్రీరాముల కార్తీక్,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,మల్యాల వినయ్ కుమార్,గురుస్వాములు సంజీవరావు, బొట్ల నాగరాజు, యాదగిరి, అనిల్ మహేంద్ర, రాయసాబ్, అంకూస్ గౌడ్, మున్సిపల్ ఇంఛార్జి కమిషనర్ . శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు భరత్ కుమార్,భీరం రవీందర్ రెడ్డి,పుల్లూరి కపిల్ స్వామి గౌడ్,ఆలయ సిబ్బంది దేశి రాము,పూల శ్రీదర్,మర్రి రాజు, భాజపా రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,యువ మోర్చ జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ళ భరత్ వీర్,నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్, రేసు శ్రీనివాస్,కట్ల రామచంద్ర రెడ్డి, బానోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు, అయ్యప్ప స్వాములు, భక్తులు

మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్టు

- చలో అసెంబ్లీ నేపథ్యంలో..
- పెండింగ్ బిల్లుల తక్షణమే చెల్లించాలి
- మాజీ సర్పంచులు

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని చలో అసెంబ్లీ ఈనెల 9 తేదిన అసెంబ్లీ ముట్టడి ఉన్నందువల్ల సోమవారం తెల్లవారుజామున నడికూడ, పరకాల మండలాల్లోని పలు గ్రామాల మాజీ సర్పంచులను పరకాల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తిప్పర్తి సాంబశివ రెడ్డి మాట్లాడుతూ సంవత్సర కాలం నుండి బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో చస్తుంటే ప్రభుత్వం ఉత్సవాలు జరుపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు దూమల శ్రీనివాస్ రావు, బోర్ర రాజయ్య, పెండ్లి బాపురెడ్డి, తదితరులు ఉన్నారు.

జేసీకి వినతిపత్రం ఇస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

పంటపొలాల్లోకి వస్తున్న డ్రైనేజీ మురుగు నీరు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన డీవైఎఫ్ఐ

అక్షర దర్బార్, పరకాల : పరకాల శివారులోని హన్మకొండ–పరకాల ప్రధాన రహదారి పక్కన ఉన్న కన్వెన్షన్ లో వాడిన మురికి నీరు పొలాల్లోకి కలుస్తున్నాయి, దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని దీనికి కారకులైన వారి మీద చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి .తిరుపతి, కమిటీ సభ్యులు శివరాత్రి కరుణాకర్ హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పరకాల ఫంక్షన్ హాల్ లో వాడిన మురుగు నీరు, పొలాల్లో వాగులో, కలవడం వల్ల, ప్రజలు, పంటలు పశువులు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రధాన రహదారిపై ఇంత వ్యవహారం నడుస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని , అధికారుల అండతోనే ఈ వ్యవహారం చేస్తున్నారని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు.

కేటీకే 1వ గనిలో మల్టీ డిపార్ట్మెంట్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియా కెటికె1 వ గనిలో సోమవారము మల్టి డిపార్ట్మెంట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కంపెనీ స్థితి గతులు అదేవిధంగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత తదితర అంశాలను తెలియజేశారు కార్యక్రమంలో ఏరియా వివిధ డిపార్ట్మెంట్ల ఏరియా అధికారులతో పాటు గని మేనేజర్ తిరుపతి, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కమిటీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, గుర్తింపు సంఘం గని ఫిట్ సెక్రెటరీ ఆత్మకూరి సదయ్య, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన పరకాల ఏసీపీ సతీష్ బాబు

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పరకాల నూతన ఏసీపీ బాధ్యతలు చేపట్టిన సి. సతీష్ బాబు సోమవారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూను కమిషనర్ కార్యాలయములో మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగానే నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఏసీపీకి సూచించారు.

సోమవారం
09.12.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

భారీగా గంజాయి పట్టివేత

- గంజాయి తరలిస్తున్న వాహనం సీజ్, ముగ్గురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన తొర్రూర్ డీఎస్పీ

అక్షర దర్బార్, మరిపెడ: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం శివారులో మరిపెడ పోలీసులు 80 కిలోల గంజాయిని పట్టుకున్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో ఆంధ్ర ప్రాంతం నుంచి ఓ వాహనంలో 20 లక్షల విలువగల గంజాయి రవాణా జరుగుతున్నట్లు గుర్తించి, వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసి, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ సోమవారం తెలిపారు. ప్రతిభ కనబరిచిన మరిపెడ సీఐ రాజ్ కుమార్, మరిపెడ, సిరోల్ ఎస్సైలు సతీష్, నగేష్, సంతోష్, కానిస్టేబుల్స్ ఉమాకర్, నరేష్, అనిల్, రాజేష్, డ్రైవర్ సందీప్ లకు డీఎస్పీ కృష్ణ కిషోర్ రివార్డులను అందజేశారు.

టార్గెట్ వంద శాతం

- వచ్చే మూడునెలల్లో సమిష్టిగా కృషి చేయాలి
- పన్నుల సేకరణపై మేయర్ గుండు సుధారాణి

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో వచ్చే మూడు నెలల్లో ప్రణాళిక బద్ధంగా సమిష్టిగా కృషి చేసి పన్నుల సేకరణలో వేగంపెంచి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని మేయర్ గుండు సుధారాణి రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేతో కలిసి సర్కిళ్ల వారిగాఆస్తి, నల్లా, ట్రేడ్ లైసెన్స్ పన్నుల సేకరణ, ఎల్ఆర్ఎస్, భువన్ నమోదు, దస్త్రాల పరిష్కరణ, భువన్, మ్యుటేషన్, తదితర అంశాలలపై పబ్లిక్‌హెల్త్, టౌన్‌ప్లానింగ్, ట్యాక్సేషన్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్స రానికి రూ.113 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 40 కోట్ల రూపాయలు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, ఆస్తి పన్నుతో పాటు వాటర్ టాక్స్‌లపై దృష్టి సారించాలన్నారు. వార్డు ఆఫీసర్లు, ఆర్ఐల వారిగా రోజువారీ పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడం జరిగిందని, పక్షం రోజుల్లో పన్నుల వసూలులో 60శాతం పురోగతి సాధించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవిన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పన్ను సేకరించేలా ప్రతి రోజు రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. రెవిన్యూ, ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో రెసిడెన్స్‌కు అనుమతి పొంది కమర్షి యల్‌గా వినియోగించే ఫంక్షన్ హాల్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌లను పరిశీలించి ఆస్తి పన్నుతో పాటు నల్లా పన్ను కమర్షియల్‌గా రివైజ్ చేసి బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ వాకడే ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఇంచార్జి సిపి రవీంద్ర, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, ప్రసన్నారాణి, ఐటీ మేనేజర్ రమేష్, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ గుండు సుధారాణి

లంచం అడిగిన ఉద్యోగి అరెస్ట్!

- రూ.40 వేలు డిమాండ్ చేయడంతో ఏసీబీకి సమాచారం ఇచ్చిన బాధితుడు

అక్షరదర్బార్, ఖమ్మం: లంచం తీసుకోవడమే కాదు అడిగినా నేరమే అయినందున అవినీతి నిరోధక శాఖ అధికారులు (ఏసీబీ) అధికారులు తాజాగా లంచం అడిగిన ఓ ప్రభుత్వ ఉద్యోగిని అరెస్టు చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్ కట్టా నగేష్ పై గత అక్టోబర్ 19న ఏసీబీ అధికారులు దుర్వినియోగం కేసు నమోదు చేశారు. జిల్లా ట్రెజరీ కార్యాలయంలోని

సీనియర్ అకౌంటెంట్ నగేష్ లంచం రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులను ఇటీవల ఓ ఫిర్యాదుదారుడు సంప్రదించారు. పే ఫిక్సేషన్, సర్వీస్ పెన్షన్, గ్రాట్యుటీని ప్రాసెస్ చేయడానికి, మెరుగైన కుటుంబ పెన్షన్, సాధారణ కుటుంబ పెన్షన్ బిల్లులు, కమ్యుటేషన్ మొత్తం దాదాపు రూ.3,92,960 తన మామకు సంబంధించింది రావాల్సి ఉండగా బిల్లు మొత్తంలో 10 శాతం కమీషన్ గా ఇవ్వాలని జిల్లా ట్రెజరీ కార్యాలయంలోని సీనియర్ అకౌంటెంట్ నగేష్ రూ.40 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యా దారుడు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నగేష్ తన విధిని అక్రమంగా వినియోగించిన దృష్ట్యా సీనియర్ అకౌంటెంట్ కట్టా నగేష్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. సోమవారం కట్టా నగేష్ ని అరెస్ట్ చేసినట్లు ఏసీబీ అధికారులు ప్రకటించారు. వరంగల్ ఏసీబీ కేసుల అదనపు సెషన్స్ జడ్జి ఎదుట నగేష్ ను హాజరు పరుస్తామని, కేసు విచారణలో ఉందని వెల్లడించారు. పబ్లిక్ సర్వెంట్ లంచం డిమాండ్ చేసినట్లయితే చట్టం ప్రకారం చర్య తీసుకోవడానికి ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

తొర్రూరు ఎస్సై ఉపేందర్

అక్షర దర్బార్,తొర్రూరు : క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ అన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా మండలంలోని హరిపిరాల గ్రామంలో గత 14 సంవత్సరాలుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ఆదివారం ఎస్సై ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వ హించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, బైరపాక వెంకన్న, యువజన నాయకులు పరుశురాములు, క్రీడాకా రులు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల బంద్ ప్రశాంతం

స్వచ్ఛందంగా మూతపడిన దుకాణాలు

ములుగు, అక్షర దర్బార్ : ఏజెన్సీ ప్రాంతంలో మావో యిస్టుల బంద్ ప్రశాంతంగా ముగిసింది. వారోత్స వాల ప్రారంభంలోనే ఏటూర్ నాగారం మండలం చల్పాక అటవీ సమీపంలో పోకలమ్మ వాగు వద్ద డిసెంబరు ఒకటవ తేదీ ఆదివారం పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెంద డంతో ఏజెన్సీలో అలజడి చెలరేగింది.మృతుల్లో అగ్ర నేతలు ఉండడంతో రగిలిపో ఉన్న యిన మావోయిస్టులు చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ బూటకమని పేర్కొంటూ లేఖను విడుదల చేశారు.ఎన్ కౌంటర్ నిరసిస్తూ డిసెంబర్ 9 సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బందుకు పిలుపునిస్తున్నట్లు మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ ప్రకటిం చారు.దీంతో పోలీసులు అప్రమత్తమ య్యారు.బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జర గకుండా భద్రత కట్టుదిట్టం చేశారు. తెలంగాణ–ఛత్తీ స్గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక బలగాలను మోహరించారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

స్వచ్ఛందంగా మూతపడిన దుకాణాలు

మండల కేంద్రంతో పాటు పల్లెల్లో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేశారు.పెట్రోల్ బంకులు,సినిమా హాలు మూసివేశారు.ప్రభుత్వ, ప్రైవేటు,విద్యాలయాలు, కార్యాలయాలు పనిచేశాయి. మీసేవ కేంద్రాలు మూతప డ్డాయి.రవాణా సౌకర్యం యధా విధంగా కొనసా గింది.భద్రాచలం–వెంకటా పురం,ఏటూరు నాగారం వరకు ఆర్టీసీ బస్సులు తిరిగాయి. ఆటోలు,టాటా మ్యాజిక్కులు, యధావి ధిగా తిరిగాయి.

అప్రమత్తమైన పోలీసులు

మావోయిస్టు ప్రభావిత సరిహద్దు ప్రాంతాల్లో రహదా రులపై పోలీస్ బలగాలను మోహరించారు. వెంకటా పురం గ్రామ శివారులోని శాంతినగర్ సమీపంలో ఎస్ఐ కొప్పుల తిరుపతి ఆధ్వర్యంలో సివిల్ పోలీసులు ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేశారు. భద్రాచలం, చర్ల, ఏటూర్ నాగారం, వాజేడు, ఛత్తీస్ గఢ్ నుండి వచ్చి,వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీ లించి సోదాలు చేశారు.అనుమానితులనుండి వివరా లను సేకరిస్తున్నారు. మావోయిస్టులు అలజడిని సృష్టించే అస్కారం ఉన్నందున టార్గెట్ ఉన్న నేతలను పోలీసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించి నట్లు తెలుస్తోంది. పోలీసుల కట్టుదిట్టమైన భద్రత చర్యలతో బంధు ప్రశాంతంగా ముగియడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- సచివాలయం ప్రధాన ద్వారం ఎదురుగా ఏర్పాటు

అక్షరదర్బార్, హైదరాబాద్: కొత్త రూపురేఖలతో సిద్ధమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. సుమారు నెలన్నర రోజులు శ్రమించి దాదాపు 100 మంది కళాకారులు సుమారు 8 వేల కిలోల బరువుతో కాంస్య విగ్రహాన్ని తయారు చేశారు. సచివాలయం ప్రధాన ద్వారం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సుమారు రూ.3 కోట్లతో విగ్రహం



ఎదురుగా రోడ్డుపై మూసేసిన గేటు వరకు వాటర్ ఫౌంటెయిన్, చుట్టుప క్కల పచ్చటి బయళ్లు, లైటింగ్లు సిద్ధం చేశారు. అభయహస్తం బిగించిన కొంగు చేతిలో పంటలు, బంగారు రంగు అంచు ఉన్న పచ్చటి చీరతో కూడిన తెలంగాణ తల్లి విగ్రహం 17 అడుగులు కాగా బిగించిన పిడికిళ్ల చేతులతో నిలబెట్టుకుంటున్న సంకేతంతో మూడడుగుల గద్దెతో కలిపి మొత్తం 20 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకుంటలేరు

అక్షర దర్బార్,కాటారం: సమస్యల పరిష్కారానికై కలెక్టర్ సమక్షంలో నిర్వహిస్తున్న ప్రజావాణి లో ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదని కాటారం మండలకేంద్రానికి చెందిన రామిళ్ల రాజబాపు ఆవేదన వ్యక్తం చేశాడు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి కేంద్రంలోని కలెక్టరేట్ లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మరోసారి ఫిర్యాదుచేయగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ వినత్రి పత్రాన్ని స్వీకరించారు.కాటారం లోని పీఏసీఎస్ కార్యాలయంలో యూరియాతో పాటు ఇతరత్రా ఎరువులను అధిక ధరలను విక్రయిస్తున్నారని, వైన్ షాపులు నిర్వాహకులు బెల్టాషాపులను ప్రోత్సహిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుపై గతంలో ప్రజావాణి ద్వారా కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు రాజబాపు వెల్లడించారు.కలెక్టర్ ఆదేశాలను సంబంధిత అధికారులను విస్మరించడమే కాకుండా తనను బెదిరిస్తున్నారంటూ ఫిర్యాదు దారుడు రాజబాపు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత ఫిర్యాదులపైనా సంబంధిత ఉన్నతస్థాయి అధికారులు పట్టించుకోవాలని రాజబాపు కోరాడు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న రామిళ్ల రాజబాపు

దోమతెరల పంపిణీ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని అరుణ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఫాక్ట్ కంపెనీ వరంగల్ జోనల్ మేనేజర్ బి. శివేంద్ర కుమార్ దోమతెరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాక్ట్ ఎరువులు 1947లో ఉద్యోగ మండల్ లో ఉత్పత్తిని ప్రారంభించారని ప్రస్తుతం 20-20-0-13, ఎం ఓ పి, 15-15-15, అమోనియా వంటి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోనల్ మేనేజర్ బి. శివేంద్ర కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వి. విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యజమాని గందె వెంకటెశ్వర్లు , డీలర్ ఆనందం, రైతులు దగ్గు విజ్జన్ రావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ కార్మికుడి మృతి

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి మైసమ్మ టెంపుల్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బొద్దుల శంకర్ ను కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తోటి కార్మికులు తెలిపారు.

భూపాలపల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నర్సింహులపేటలో నినాదాలు చేస్తున్న నాయకులు

శాయంపేటలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఘనంగా సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు

రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తల్లి

టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియాగాంధీ అని టీపీసీసీ సభ్యుడు పెండం రామానంద్ అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓర్సు అంజలి అశోక్, ములకల వినోద సాంబయ్య, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో

అక్షర దర్బార్, నర్సింహులపేట : తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి అన్నారు. సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలో సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అలవాల శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, డప్పు కాటి వెంకన్న, శ్రీనివాసరావు, గౌని యాదగిరి,గుండాల బిచ్చం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ప్రధాన,సహాయ కార్యదర్శులు, దోమల యాదగిరి, యాకయ్య పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హింగే రామారావు, దంజ్య నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు లోనే శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గిర్నిబావి పార్టీ అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు, మంథపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేశ్వరచార్యులు, మైసంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మలరావు, బ్లాక్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు డ్యాగం శివాజీ, మండల,సీనియర్ నాయకులు ఆవుల నర్సింహా రెడ్డి, అజ్మీర తిరుపతి, బండారి ప్రకాష్, మధూకర్, కమలాకర్, రమేష్, యూత్ నాయకులు ఇజ్జగిరి నరేష్, సిరిపెల్లి రాజు ,పెండాల ప్రమోద్ పాల్గొన్నారు.

స్వరాష్ట్ర కలను సాకారం చేసిన సోనియమ్మ

అక్షర దర్బార్, శాయంపేట : కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మారపెల్లి బుజ్జన్న, నాయకులు చిందం రవి, మారపల్లి కట్టయ్య, నిమ్మల రమేష్, చింతల రవిపాల్, మారపల్లి రాజేందర్, మోత్కూరి భాస్కర్, మామిడిపల్లి సాంబయ్య పాల్గొన్నారు.

మహదేవపూర్ లో..

అక్షర దర్బార్,మహాదేవపూర్ : సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మహదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాయి, పట్టణ యూత్ అధ్యక్షుడు నైముద్దీన్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి,వామన్ రావు, కుంభం పద్మ, వెన్నెపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిటికేసి చక్రధర్, నాగరాజు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

సోనియా గాంధీ వల్లే తెలంగాణ

అక్షర దర్బార్, తొర్రూరు: సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వాస్తవ రూపం దాల్చిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయతో పాటు గాంధీ సెంటర్ లో సోమవారం మండల అధ్యక్షుడు సంతోష్, బేబీ అమూల్య భారీ కేక్ కట్ చేసి పటాకులు కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, నర్కూటి గజానంద్, దొంగరి రేవతి శంకర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, సంధ్య రాణి భాస్కర్ రెడ్డి, మహిళ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ జిల్లా కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి ఆదేశాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ , కౌన్సిలర్స్ దాట్ల శ్రీనివాస్ , ముంజాల రవీందర్, సజ్జనపు స్వామి, శిరుప అనిల్ కుమార్ చల్ల రేణుక,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాలతి, నాయకురాళ్ళు పద్మ,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మొలుగూరికి కేక్ తినిపిస్తున్న పార్టీ శ్రేణులు

మహదేవపూర్ లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

తొర్రూరులో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

గీసుగొండలో..

అక్షర దర్బార్ గీసుకొండ : గీసుగొండ మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గం అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి,మాజీ ఎంపీపీ సౌజన్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భరత్, కోమల సీనియర్ నాయకులు కొమ్ము శ్రీకాంత్, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌడ్ ప్రవీణ్ , యూత్ ఉపాధ్యక్షులు నరేష్, శ్రీనివాస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు యాకూబ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.